క్లుప్తంగా

ఘనంగా పంబారట్టు ఉత్సవం



ఉత్సవంలో అయ్యప్ప మాలధారులు

కమలాపూర్ : మండల కేంద్రంలో శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి పంబారట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గణపతి హోమం నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగిస్తూ పెద్ద చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ అయ్యప్ప స్వామి వారికి చక్రస్నానం చేయించి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. గురుస్వామి ఇందుర్తి జానకీ రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్, గురుస్వాములు, అయ్యప్ప మాలాధారులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి పరామర్శ



రాజేశ్వరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రెస్ క్లబ్ నాయకులు

కమలాపూర్: కమలాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలసాని దేవేందర్‌గౌడ్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా ప్రతినిధులు పరామర్శించారు. ఇటీవల దేవేందర్ గౌడ్ తల్లి రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేవేందర్‌గౌడ్‌ను పరామర్శించారు. కాగా, రాజేశ్వరికి ముగ్గురు కుమారులుండగా పెద్ద కుమారుడు రమేష్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రెండో కుమారుడు శ్రీనివాస్, మూడో కుమారుడు దేవేందర్ గౌడ్ విలేకరిగా విధులు నిర్వర్తిస్తున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు సుభాష్, అశోక్, నవీన్, ప్రశాంత్, వేణు, శ్రీనివాస్, సతీష్, వివిధ పార్టీల నాయకులు సత్యం, శివకృష్ణ పాల్గొన్నారు.

టాటా ఏస్ వాహనం బోల్తా



ప్రమాదానికి గురైన వాహనం

- ఇద్దరికి గాయాలు
- ఎల్కతుర్తి సమీపంలో ఘటన

ఎల్కతుర్తి: స్టీరింగ్ రాడ్ విరగడంతో టాటా ఏస్ వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటన సోమవారం ఎల్కతుర్తి సమీపంలో జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేటకు చెందిన 10 మంది కుటుంబ సభ్యులు టాటా ఏస్ వాహనంలో వేములవాడకు వెళ్తున్నారు. మార్గమధ్యలోని ఎల్కతుర్తి సమీపంలో ఆటో బోల్తాపడింది. ఈ ఘటనలో ఊరుగొండ శ్రీను అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తి తనుగుల గట్టయ్య అనే వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. మిగతా 8 మంది సురక్షితంగా ఉన్నారు.

ఎమ్మెల్యే 'రేవూరి'ని కలిసిన ఐద్వా నాయకులు

హన్మకొండ: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఐద్వా నాయకులు కలిశారు. సోమవారం హనుమకొండలోని స్వగృహంలో ఐద్వా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు ఆర్.జయశ్రీ, సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంకే సంఘం నేతలు



ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం నేతలు

హన్మకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మున్నూరు కాపు (ఎంకే) సంఘం నాయకులు సోమవారం హనుమకొండలోని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 59వ డివిజన్ కార్యదర్శి తేళ్ల కిశోర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తేళ్ళ సుగుణ, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



పరకాల : ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డిని సన్మానించి కేక్ తినిపిస్తున్న క్రైస్తవులు



ఎల్కతుర్తి : కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

క్రీస్తు జననం.. దైవసంకల్పం

యేసుక్రీస్తు జననం దైవసంకల్పమని పలువురు పాస్టర్లు అన్నారు. సోమవారం పరకాల, ఆత్మకూరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, శాయంపేట, తదితర మండలాల్లో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆయా చోట్ల పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పపంచ శాంతి కోసం, ప్రజలను రక్షించడానికి యేసుక్రీస్తు జన్మించారని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు యేసుక్రీస్తు భక్తి పాటలు ఆలపించారు. వివిధ వేషధారణలో నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కాగా, చర్చిల్లో కేక్‌లు కట్ చేసి ఒకరుకొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే, పలుచోట్ల పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



ఆత్మకూరు : మండల కేంద్రంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్ జి. సురేశ్



శాయంపేట: కొత్తగట్టు సింగారంలో వేడుకలు జరుపుకుంటున్న క్రైస్తవులు



ఎల్కతుర్తి : కార్మెల్ చర్చిలో ప్రత్యేకంగా అలంకరించిన మందిరంలో బాలయేసు ప్రతిమ



కమలాపూర్ : క్రిస్మస్ దుస్తులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితెల ప్రణవ్

ప్రజా సంక్షేమమే ధ్యేయం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

- మంత్రి కొండా సురేఖ

ఖిలా వరంగల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖిలావరంగల్ కోట, రంగశాయిపేట, శంభునిపేట, శివనగర్‌లోని తెలుగు బాపిస్ట్ చర్చిల్లో మంత్రి సురేఖ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ యేసు జననం సందర్భంగా క్రిస్మస్ పండుగను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం కోటలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శామంతుల శ్రీనివాస్, సంగరబోయిన చందర్, గజ్జెల శ్యామ్, సారంగపాణి, మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పడమరకోట తెలుగు బాపిస్ట్ చర్చిలో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మామునూరు: మంత్రి సురేఖను సోమవా రం సామాజిక కార్యకర్త షఫీ మార్యద పూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి సురేఖను కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

కాజీపేట: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి సురేఖను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా నాయకులతో పాటు టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా నాయకులు సోమవారం వేర్వేరుగా కలిశారు. వరంగల్ జిల్లా కో–ఆర్డినేటర్ జగన్ మోహన్ రావు, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌తో కలిసి ఉద్యోగ సంఘాల నాయకులు మంత్రికి ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం



మాట్లాడుతున్న క్లబ్ గవర్నర్ శంకర్‌రెడ్డి

సంగెం: ఆధ్యాత్మికతోనే ప్రశాంత జీవనం లభిస్తుందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ మాసిరెడ్డి శంకర్‌రెడ్డి తెలిపారు. ఆ క్లబ్ దత్తత గ్రామమైన చంద్రయ్యపల్లి లోని భక్తాంజనేయ హనుమాన్ ఆలయం వద్ద సోమవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శంకర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో బడి, గుడి, గ్రంథాలయం, మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం, స్వర్గరథంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేశ్, బండి మల్లేశ్, విజయకుమార్, గ్రామ వికాస్ చైర్మన్ మామిడాల సుధాకర్, నర్సింగరావు, కుమారస్వామి, కూసం రాజమౌళి, మాజీ సర్పంచ్ సాంబయ్య, ఊగే రవి, ఉపసర్పంచ్ వేణు, వార్డు సభ్యులు కృష్ణమూర్తి, గణేశ్, సమ్మయ్య, ఓదెలు, రవీందర్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి ర్యాలీని విజయవంతం చేయాలి



కరపత్రం అందజేస్తున్న మహిళా నాయకురాలు

మడికొండ: సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయం నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని గ్రామశాఖ కార్యదర్శి కోరపల్లి జ్యోతి పిలుపు నిచ్చారు. సోమవారం మడికొండలో నిర్వహించిన సమావేశంలో జ్యోతి మాట్లాడారు. పేదలకు కొత్త ప్రభుత్వం ఇళ్ల పట్టాలిచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు మాధవి, దువ్వ కనకలక్ష్మి, కోరపల్లి రమాదేవి, చల్ల సంధ్య, గంగారపు రజిత, దువ్వ మమత, లావణ్య, పొట్లబత్తిని స్వాతి, బైరి సారమ్మ, ఎండీ జనాబీ, పొట్లబత్తిని స్రవంతి, ఎండీ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

న్యూశాయంపేట: 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు(నేడు)మంగళవారం ఘనంగా జరుపుకోనున్నట్లు హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యేసు మార్గం అనుసరణీయం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి: యేసు మార్గం అనుసరణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని సోమవారం వంగపహాడ్‌లోని పునరుత్థాన బాప్టిస్ట్ చర్చి, పెగడపల్లి చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడు యేసు అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పాస్టర్లు, క్రైస్తవులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్‌నర్సింహారెడ్డి, పొన్నాల రఘు, గడ్డం శివరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్రైస్తవులు

అలాగే మండలంలోని సీతంపేట, భీమారం, కోమటిపల్లి, ఎల్లాపురం, సిద్ధాపురం, అర్వపల్లి, మల్లారెడ్డిపల్లి,నాగారం, ముచ్చర్ల, గుండ్లసింగారం,గోపాలపురం, దేవన్నపేట, అన్నాసాగరం తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

నర్సింహమూర్తికి డాక్టరేట్

కేయూ క్యాంపస్: కేయూ భౌతిక శాస్త్ర విభాగం పరిశోధకుడు మోర నర్సింహమూర్తికి యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'స్టడీస్ ఇన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ప్యూర్ అండ్ డోప్డ్ జింక్ అక్సైయిడ్ తిన్ ఫిల్మ్స్' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ సీజే శ్రీలత పర్యవేక్షణలో నర్సింహామూర్తి పీహెచ్‌డీ పూర్తిచేశారు.

30న వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు

న్యూశాయంపేట: హనుమకొండ శాంతి సంఘం ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ అనీస్ సిద్దీఖీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలోని బాటనీ డిపార్ట్‌మెంట్ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతాయన్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను 7981623668, 9014836198 నంబర్లకు ఫోన్ చేసి అందించాలని సూచించారు.

నేడు దత్త జయంతి

హన్మకొండ కల్చరల్: మార్గశిరమాసం పౌర్ణమి దత్తాత్రేయస్వామి జయంతిని పురస్కరించుకుని మంగళవారం వరంగల్ ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో దత్తజయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని దత్త క్షేత్రం ట్రస్టు చైర్మన్ వైవీ వామనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 9 గంటలకు దత్తహోమం, మధ్యాహ్నం 12 గంటలకు సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం, ఆవుపాలతో అభిషేకం, మహాహారతి, అన్నప్రసాదాల వితరణ ఉంటుందన్నారు. భక్తులు అధికంగా పాల్గొనాలని కోరారు.

పేరుకుపోయిన చెత్తను తొలగించరూ..!



లక్ష్మిగణపతి కాలనీలో పేరుకుపోయిన చెత్త

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లక్ష్మిగణపతి కాలనీ రోడ్డు నంబర్ 2లో డ్రెయినేజీలో చెత్త, చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ స్థానిక సమస్యలు అధికారులు, కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మానసిక వ్యాధిగ్రస్తుడిని చేరదీసిన యాకూబీ

కాజీపేట: కాజీపేట నిట్ ఎదుట మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తిని సహృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు ఎండీ యాకూబీ గుర్తించి సోమవారం ఆశ్రమానికి చేర్చారు. రెండు రోజులుగా మతిస్థిమితం లేకుండా రహదారులపై తిరుగుతూ చలికి వణికిపోతున్న పశ్చిమ బెంగాల్ వాసి కాప్ దిల్ (45) అనే వ్యక్తిని తమ వాహనంలో ఆశ్రమానికి తీసుకెళ్లి పెరిగిన వెంట్రుకలు, గడ్డం తీయించి చక్కగా స్నానం చేయించారు. ఆశ్రమ వైద్యుల సహకారంతో చికిత్స చేయించి మందులను ఇప్పించారు. రహదారి పక్కన పడి ఉన్న వ్యక్తికి ఆశ్రయం కల్పించిన యాకూబీని స్థానికులు అభినందించారు.



కాప్ దిల్‌కు కటింగ్ చేస్తున్న యాకూబీ



ఆశ్రమంలో చేరిన తర్వాత..

క్రీడాకారులకు సన్మానం

న్యూశాయంపేట: వరంగల్ నగరంలోని 43వ డివిజన్ రాంగోపాల్‌పూర్ గ్రామానికి చెందిన దోమ మధుమతి, రంగశాయిపేటకు చెందిన బోగోజు దేవిక సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం రాంగోపాల్‌పూర్ గ్రామానికి చెందిన డీఎస్పీ (పిటీసి) మన్నే భిక్షపతి, యాదాల భాస్కర్, యాడల జగపతి, జోరిక సదానందం, తుంగ రమేశ్‌లు ఇద్దరు క్రీడాకారిణీలకు ఆర్థిక సాయాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ గోగు నారాయణ, శ్రవణ్, యాడాల రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి



పరకాల: మాజీ ఎమ్మెల్యే భిక్షపతికి కేక్ తినిపిస్తున్న నాయకులు



ఆత్మకూరు: వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి
- పలుచోట్ల మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

పరకాల: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయ్ 99వ జయంతి వేడుకలను సోమవారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరకాల సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ శత్రు దేశాలకు భారతదేశ సత్తా చూపిన మహానేత వాజ్‌పేయి అన్నారు. అంతేకాకుండా దేశ ప్రయోజనాలు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, నాయకులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, దుబాసి వెంకటస్వామి, సిరంగి సతీష్‌కుమార్, మంతెన సంతోష్, సంఘు పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి : ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఆత్మకూరులో..

ఆత్మకూరు : దివంగత భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99 జయంతి వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన మహానాయకుడు వాజ్‌పేయి అని, ఆయన ఆశయాలను ప్రధాని నరేంద్రమోదీ నెరవేరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బయ్య రాజు, భయ్యా పైడిరవ్వ, శివప్రసాద్, జిట్టే మధు, అల్లి మహేందర్, బొల్లెపల్లి రాజు, నాగరాజు, శ్రీనివాస్, సుమత్, శ్రీలత, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో సోమవారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు కుడితాటి చిరంజీవి ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. అనంతరం బస్టాండ్‌లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముష్కె వెంకటేష్, కంచర్ల శంకరయ్య, ఆడెపు శ్రీవర్ధన్, జనగాని కిష్టయ్య, చిదురాల వెంకటేష్, రాజు, పెరుకు మదుకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి పూజిత అక్షింతలు అందజేత



అక్షింతలను తీసుకువస్తున్న భక్తులు

హన్మకొండ కల్చరల్: అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలు భారత దేశ వ్యాప్తంగా అన్ని పట్టణాలకు, గ్రామాలకు చేరవేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ ఎక్సైజ్‌కాలనీ వేంకటేశ్వరాలయం నుంచి మేళతాళాలు, మంగళహారతులతో ఊరేగింపుగా తీసుకువచ్చి హౌసింగ్ బోర్డ్ శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాలయ అర్చకులు లక్ష్మినరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు తోపు చెర్లకిషన్‌రావు, మహర్షి, కుసుమ జగదీష్, భక్తులు పాల్గొన్నారు.